బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

■ ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్

కూకట్‌పల్లిలో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 20: తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేండ్ల కాలంలో రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని, పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి భారీ మెజార్టీని అందించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్ కోరారు. బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్, నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణతోపాటు హైదరాబాద్ నగరం ఆదర్శవంతంగా అభివృద్ధి చెందిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు. సమర్థవంతమైన, సుస్థిర ప్రభుత్వం కారణంగానే కూకట్‌పల్లి నియోజకవర్గంలో వేలాది కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని, తద్వారా కాలనీలు, బస్తీల్లో దీర్ఘకాలిక సమస్యలన్ని పరిష్కారమయ్యాయన్నారు. నాడు నగరాభివృద్ధి కోసం కేటీఆర్ వేలాది కోట్లను వెచ్చించి ప్రణాళికాబద్ధంగా పనులు చేశారన్నారు. గత ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రజలందరూ ఏకపక్షంగా తీర్పునిచ్చి బీఆర్ఎస్ పార్టీకి 70వేలకు పైగా మెజార్టీని అందించారని, రానున్న ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్ పార్టీని ఆదరించి భారీ మెజార్టీని అందించాలని కోరారు. కాలనీలు, బస్తీల్లో ప్రజలను కలుస్తూ కారు గుర్తుకు ఓటేసేలా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, పగడాల శిరీషాబాబూరావు, సబీహా గౌసుద్దీన్, పండాల సతీశ్‌గౌడ్, ముద్దం నర్సింహా యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్‌కుమార్, పగుడాల బాబూరావు, కో ఆర్డినేటర్ సతీశ్ అరోరా, ఆయా డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య నేతలున్నారు.

■ క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయి : మర్రి లక్ష్మణ్‌రెడ్డి

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వానికి దోహదపడుతాయని మర్రి లక్ష్మణ్‌రెడ్డి అన్నారు. బుధవారం స్పోర్ట్స్ డే సందర్భంగా కళాశాలలో క్రీడాకారులను అభినందించి, క్రీడల పట్ల విద్యార్థులు మరింత శ్రద్ధ చూపేలా అవగాహన కల్పించారు. చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి 80వ జన్మదిన సందర్భంగా ప్రత్యేకంగా క్రీడాకారులకు బహుమతులను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చంద్రశేఖర్‌యాదవ్, కళాశాల గ్రూప్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ డా.పి.సంతోష్‌కుమార్‌పాత్ర, హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ ఆఫ్ వ్యవస్థాపకులు రవీంద్ర, అంతర్జాతీయ స్విమ్మర్ శ్యామలగోలి తదితరులు పాల్గొన్నారు.

– కుత్బుల్లాపూర్, మార్చి 20

■ ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం శివాలయనగర్‌కి చెందిన సురేశ్ అనారోగ్యంతో దవాఖానలో చేరాడు. సురేశ్‌ది నిరుపేద కుటుంబం కావడంతో దవాఖాన ఖర్చుల నిమిత్తం 'విప్లవజ్యోతి అల్లూరి ఫౌండేషన్' ప్రతినిధులు బుధవారం రూ.15 వేలు ఆర్థికసాయాన్ని సురేశ్ కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గొట్టుముక్కల సత్యనారాయణ రాజు(సత్తిబాబు), ఉపాధ్యక్షుడు జంగా తాతాజీ, జనరల్ సెక్రటరీ చింతకింది నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆప్కాని నరసింహా తదితరులు పాల్గొన్నారు.

– దుండిగల్, మార్చి 20

ఎంపీ ఎన్నికల్లో రాగిడిని గెలిపించుకుందాం

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

శంభీపూర్ వద్ద ఎమ్మెల్సీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

దుండిగల్, మార్చి 20: మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మెల్సీ రాజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు కొలన్ గోపాల్‌రెడ్డి తోపాటు ఇతర ముఖ్యనాయకులతో శంభీపూర్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు కృషి చేయాలని, అందుకు తగిన విధివిధానాలను పార్టీ శ్రేణులకు సూచించారు. ఈసమావేశంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాకలపూడి రంగరాయప్రసాద్‌తోపాటు పలువురు కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, యువ, మహిళా నాయకులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

మహిళలను పొదుపుపై చైతన్యపరచాలి

మియాపూర్, మార్చి 20:ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహిళా సమైక్య ప్రతినిధులతో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల పొదుపు సమాజాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. మహిళలను పొదుపు దిశగా మరింత చైతన్యపరచాలని, ప్రభుత్వ రుణ వసతులను సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని కార్పొరేటర్ దొడ్ల పేర్కొన్నారు. షేక్ బీబీ, సౌందర్య, నిర్మలమ్మ, లలితకుమారి, దేవి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన జేరేపేటి జైపాల్‌ను బుధవారం హోప్ ఫౌండేషన్ చైర్మన్, హాకీ తెలంగాణ అధ్యక్షుడు కొండ విజయ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. విజయ్‌కుమార్‌తో పాటుగా రెడ్డి ప్రవీణ్‌రెడ్డి ఉన్నారు.

– కొండాపూర్, మార్చి 20

బస్తీలు, కాలనీల అభివృద్ధికి పాటుపడాలి



మేయర్ నీలాగోపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జీఎల్ఆర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

దుండిగల్, మార్చి20 : సంక్షేమ సంఘాల నేతలు బస్తీలు, కాలనీల అభివృద్ధికి పాటుపడాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్(ఎన్ఎంసీ)మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి అన్నారు. ఎన్ఎంసీ పరిధిలోని 12వ డివిజన్ జీఎల్ఆర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఇటీవల నూతనంగా ఎన్నికైన నేపథ్యంలో బుధవారం నూతన కమిటీ సభ్యులు మేయర్ నీలాగోపాల్‌రెడ్డిని హిల్‌కౌంటీలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..తన కమిటీ సభ్యులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ సంక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేయాలని, అభివృద్ధి పనులకు తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ఇందిరమ్మ కాలనీ ఫేస్-2 నాయకులు శ్రీనివాస్, గోల్కొండ శ్రీను, రమణ, ధనరాజు, జీఎల్ఆర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు సుబ్బరాజు, ఉపాధ్యక్షులు కల్యాణ్, శ్రీనివాసరాజు, జనరల్ సెక్రటరీ బాపిరాజు, జాయింట్ సెక్రటరీ సురేశ్‌రెడ్డి, ట్రెజరర్ సతీశ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సునీల్‌కుమార్, శివ, ఆర్‌కే.రాజు, జోగేశ్వరరావు, కోటేశ్వరరావు, ప్రవీణ్ పాల్గొన్నారు.

■ ఎస్టీపీ పైప్‌లైన్ పనుల్లో నాణ్యతా లోపం

బాలాజీనగర్‌లో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న బండి రమేశ్

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 20 : బాలాజీనగర్ డివిజన్‌లోని కామును చెరువు వద్ద నిర్మిస్తున్న ఎస్టీపీ పైప్‌లైన్ పనుల్లో నాణ్యతా లోపం కనిపిస్తుందని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్ విమర్శించారు. బుధవారం డివిజన్ పరిధిలోని సేవాలాల్‌నగర్ రాఘవేంద్ర కాలనీలలో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువులు, కుంటలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలు, బస్తీల్లో పేదల ఇంటి స్థలాలను రెగ్యులరైజ్ చేసేందుకు కృషి చేస్తామన్నారు. అర్హులైన వారందరికీ త్వరలోనే రేషన్ కార్డులు అందుతాయన్నారు. కూకట్‌పల్లి అభివృద్ధి కోసం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సత్యంశ్రీ రంగం, గొట్టిముక్కల వెంగళరావు, శేరి సతీశ్‌రెడ్డి, కొప్పిశెట్టి దినేశ్‌కుమార్, ప్రతాప్‌రెడ్డి తదితరులున్నారు.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 20 : కూకట్‌పల్లి రైతుబజార్‌లో బుధవారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు)ఇలా ఉన్నాయి. టమాట 11, వంకాయ 23, బెండకాయ 45, పచ్చిమిర్చి 55, బజ్జి మిర్చి 40, కాకరకాయ 38, బీరకాయ 45, క్యాబేజి 23, ఫ్రెంచ్ బీన్స్ 55, క్యారెట్ 19, కాలీఫ్లవర్ 18, దొండ 23, చిక్కుడు 50, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 17, క్యాప్సికం 65, ఆలుగడ్డ 21, కీరా 23, దోసకాయ 18, సొరకాయ 9, పొట్లకాయ (1) 15, కందగడ్డ 60, ఉల్లిపాయ 35, ఉల్లిగడ్డ 22, మామిడికాయ(1) 10 నుంచి 15, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 45, ముళ్లంగి (1) 4 నుంచి 6, మొరంగడ్డ 18, గుమ్మడికాయ 18, నిమ్మకాయలు(12) 55 నుంచి 60, మునగకాయ(1) 5 నుంచి 6, పచ్చి బఠాని 50, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200 గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 160, వెల్లుల్లి 180, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

ఎనిమిది వేల మందికి అన్నదానం

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెటీరియల్స్ పంపిణీ

కొంపల్లిలో అన్నదానం చేస్తున్న బీజేపీ యువ నాయకులు పెద్దబుద్దుల సత్తీశ్‌సగర, రాజిరెడ్డి, శివాజీరాజు తదితరులు

కుత్బుల్లాపూర్/కేపీహెచ్‌బీ కాలనీ/అల్లాపూర్, మార్చి 20: బీజేపీ నేత, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ జన్మదినం సందర్భంగా బీజేపీ యువ నాయకుడు పెద్దబుద్దుల సత్తీశ్ సగర తన సొంత ఖర్చులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఏఎంఆర్ గార్డెన్స్, కొంపల్లి, దూలపల్లి, సూరారం, గండిమైసమ్మ, సుచిత్ర, కుత్బుల్లాపూర్, దుండిగల్, నిజాంపేట్, అయోధ్యనగర్ ప్రాంతాల్లో సుమారు 8వేల మందికి అన్నదానం చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. దీంతోపాటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు, ఇతర వస్తువులను అందించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డా.డిఎన్.మల్లారెడ్డి, రాజిరెడ్డి, విఘ్నేశ్వర్, శివాజీరాజ్, వెంకట్, భరత్‌సింహారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, వెంకటేశ్, మల్లేశ్‌యాదవ్, నరేంద్రచౌదరి, ప్రసాద్‌రాజ్, ఈశ్వర్‌రెడ్డి, సుమన్‌రావు, నవీన్, శివయాదవ్, కందిరాములు తదితరులు పాల్గొన్నారు.

■ ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ టెంపుల్ బస్టాప్‌లో కేక్‌కట్‌చేసి సంబురాలు చేసుకున్నారు. పేదలకు అన్నదాం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు, ప్రీతంరెడ్డి తదితరులున్నారు.

■ ఈటెల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా అల్లాపూర్ డివిజన్ బీజేపీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి పులిగొల్ల శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులతో కలిసి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎంఎల్ఆర్ఐటీ కళాశాలలో ఘనంగా స్పోర్ట్స్ డే

క్రీడల్లో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు ట్రోఫీని అందజేస్తున్న లక్ష్మణ్‌రెడ్డి తదితరులు

దుండిగల్,మార్చి20:నగరశివారు, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఎల్ఆర్ఐటీ) కళాశాలలో బుధవారం స్పోర్ట్స్‌డే ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన స్పోర్ట్స్‌డేలో కళాశాల విద్యార్థులు వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ కళాశాలలో విద్యార్థులకు అధునాతన సాంకేతిక విద్యతోపాటు క్రీడలను, క్రీడాకారులనుప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతీ ఏటా రూ.1.50 కోట్లతో స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నామన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదా నం చేశారు. ముఖ్యఅతిథులుగా ప్రముఖ స్విమ్మర్ శ్యామలగోలి, ప్రముఖ యోగా గురువు కృపాకర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు, డైరెక్టర్ శ్రేయరెడ్డి,వివిధ విభాగాల అధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల పాల్గొన్నారు.

బీఎల్ వోలకు అవగాహన

దుండిగల్, మార్చి20: పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్(ఎన్ఎంసీ) కార్యాలయ సముదాయంలోని మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో బూత్ లెవల్ అధికారులు(బీఎల్వో)లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎంసీ కమిషనర్ రామకృష్ణారావు, బాచుపల్లి డిప్యూటీ తాసీల్దార్ ప్రభుదాస్ పాల్గొని ఫారం-12డీపై అవగాహన కల్పించారు. ప్రధానంగా కార్పొరేషన్ పరిధిలో 85 ఏండ్లు, ఆ పైబడి ఉన్న ఓటర్లను గుర్తించడంతోపాటు ఎన్నికలు నిర్వహించే రోజు ఇంటి నుంచే ఓటు వేస్తామనే పత్రాలను తీసుకురావాలని బీఎల్వోలకు సూచించారు. అదే సమయంలో ఎన్నికల రోజు ఇంటికి వెళ్లి ఓటు వేయించాల్సిన బాధ్యత బీఎల్వోలపైనే ఉంటుందన్నారు. గురువారం నుంచే కార్యక్రమాన్ని మొదలు పెట్టాలన్నారు. కార్యక్రమంలో బీఎల్వోలు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

పౌర సరఫరాల ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ

కొండాపూర్, మార్చి 20 : రేషన్ అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పౌరసరఫరాల ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ మాచన రఘునందన్ అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి మండల పరిధిలోని రేషన్ దుకాణంలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలో అక్రమాలు విస్తు కలిగించేలా ఉన్నాయన్నారు. దుకాణంలో ఉండాల్సిన నిల్వలు మాయం కావడం, 90 క్వింటాళ్లకు పైగా బియ్యం అక్రమంగా తరలించినట్లు నిర్ధారణ అయినట్లు తెలిపారు. శేరిలింగంపల్లిలోని 346 నంబర్ చౌక ధరల పంపిణీ దుకాణంలో ఈ అక్రమాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. కాగా, ఇటీవల నిర్వహించిన తనిఖీల్లో తారానగర్‌లోని 775 నంబర్ దుకాణాన్ని తాత్కాలికంగా సీజ్ చేసినట్లు గుర్తు చేశారు. అక్రమాలకు పాల్పడే రేషన్ డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, డీలర్‌షిప్‌ను రద్దు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఇన్‌కాయిస్‌లో హిందీభాషపై వర్క్‌షాప్

వర్క్‌షాప్‌లో పాల్గొన్న అతిథులు, ఇన్‌కాయిస్ సిబ్బంది

దుండిగల్, మార్చి 20: నగరశివారు,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి,ప్రగతినగర్ సమీపంలోని ఇన్‌కాయిస్(ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్)లో బుధవారం హిందీభాషపై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఇన్‌కాయిస్‌లోని ఆడిటోరియంలో ఇన్‌కాయిస్ డైరెక్టర్ డా.టి.శ్రీనివాస్‌కుమార్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా నగరంలోని సెంట్రల్ రెయిన్‌ఫెడ్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డిప్యూటీ డైరెక్టర్ డా.ఎస్ఆర్.యాదవ్ హాజరయ్యారు. అనంతరం హిందీభాషపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభకనబరిచిన వారికి సర్టిఫికెట్లతోపాటు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హిందీ అనువాదకురాలు లక్ష్మీకుమారి, ఇన్‌కాయిస్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సంతోష్‌కుమార్‌తోపాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దాక్షాయణి సమేత రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు ముగింపు

మేడ్చల్ పట్టణంలోని శ్రీ దాక్షాయణి సమేత రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు ముగిశాయి. ఈ నెల 14వ తేదీన ప్రారంభమైన ఉత్సవాలు బుధవారం ఉదయం జరిగిన లంకా దహనం, రథోత్సవంతో ముగిశాయి. రథోత్సవం బుధవారం 4.30 గంటల సమయంలో జరుగగా.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రథం లాగడానికి పోటీ పడ్డారు. ఈ సందర్భంగా భగవన్నామ స్మరణ, భక్తి పాటలు హోరెత్తాయి. అనంతరం దోపు సేవ నిర్వహించారు. కాగా, పలువురు నేతలు, ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని, స్వామి వారిని దర్శించుకున్నారు.

– మేడ్చల్, మార్చి 20

స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు, నాయకులు

24న ఉచిత దంత వైద్య శిబిరం

సిటీబ్యూరో, మార్చి 20 (నమస్తే తెలంగాణ): సెన్సోడైన్ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన నగరంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఏఎస్‌రావు నగర్‌లోని ఆర్యన్ మల్టీస్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్, చింతల్‌లోని చింతల్ డెంటల్ ఇంప్లాంట్ హాస్పిటల్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఉచిత దంత పరీక్షలు, నోటి పరీక్ష, సెన్సిటివిటీ, చిగుళ్ల ఆరోగ్య తదితర సమస్యలకు సంబంధించి ఉచితంగా చికిత్స అందించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శామీర్‌పేటలో డీఆర్‌డీవో పర్యటన

మేడ్చల్, మార్చి 20 : శామీర్‌పేటలో బుధవారం డీఆర్‌డీవో సాంబశివ రావు పర్యటించారు. శామీర్‌పేట గ్రామ పంచాయతీని సందర్శించి, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నర్సరీలో పెంచుతున్న మొక్కల సంఖ్య, రకాలు, తీసుకుంటున్న చర్యలు తదితర విషయాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు.

ఆయనతో పాటు ఎంపీడీవో మమతా బాయి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఇంజినీరింగ్ కన్సెల్టెంట్ సూర్య, టెక్నికల్ అసిస్టెంట్ ఖదీర్, డీఆర్‌డీఏ ఎఫ్ఏ గురువేశ్ పాల్గొన్నారు.

గంజాయి విక్రేత అరెస్ట్

ఎక్సైజ్ పోలీసుల అదుపులో నిందితుడు రాహుల్

మాదాపూర్, మార్చి 20: అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఓ వ్యక్తిని శంషాబాద్ డీటీఎఫ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటన బుధవారం శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు, శంషాబాద్ డీటీఎఫ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ డీటీఎఫ్ ఎక్సైజ్‌శాఖ అధికారి కృష్ణప్రియ ఆదేశాల ప్రకారం... ఒడిశా రాష్ట్రం, మల్కాన్‌గిరికి చెందిన రాహుల్ బైద్య(21) గంజాయికి అలవాటుపడ్డాడు. అతడికి అదే ప్రాంతానికి చెందిన జగన్నాథ్ బిస్వాల్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఇద్దరు సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో తక్కువ ధరకు గంజాయిని తీసుకువచ్చి అధిక ధరకు విక్రయించడం మొదలుపెట్టారు. ఇద్దరు కలిసి హైదరాబాద్‌లో నివాసం ఉండే విక్రమ్ అలియాస్ వివేక్‌తో పరిచయం పెంచుకొని అతడికి విక్రయించడం మొదలపెట్టారు. ఈ నేపథ్యంలో ఈనెల 20వ తేదీన రాహుల్ ఒడిశా నుంచి హైదరాబాద్‌కు బట్టల్లో 10కిలోల గంజాయిని దాచుకొని ట్రైన్‌లో తీసుకువచ్చాడు. విషయం తెలుసుకున్న డీటీఎఫ్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించగా.. పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడి వద్ద 10 కిలోల గంజాయి, ఓ మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీంతో రాహుల్‌ను విచారించగా.. జగన్నాథ్‌తో కలిసి వివేక్‌కు విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. దీంతో పోలీసులు జగన్నాథ్, వివేక్‌లను గురించి గాలించగా.. వారు పరారీలో ఉన్నట్లు తెలిసింది. దీంతో రాహుల్‌ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

PUBLIC NOTICE

It is hereby informed that my client M.MANJULA W/O : M.Ramesh Babu has lost the document bearing Original Gift Deed dated 28-12-2020, executed , Smt. M. MANJULA, WIFE OF Sri. M. RAMESH BABU, Aged about 48 years, Occupation House Wife, Resident of House No. 2-31/A37. Shivajinagar Colony. Taranagar Village, Serilingampally Mandal, Ranga Reddy District, Hyderabad 500019, T.S. Aadhar No. 855976858611. My client recently shifted my residence from H.no. : 2-31/A/37,Taranagar village , Serilingampally mandal, R.R dist , T.S. During the course of relocation, My client realized that certain crucial original documents are missing from my possession. These documents include Original Gift deed (doc no : 9012 of 2018) dated 28-12-2020 registered at Joint Sub-registrar Serilingampally R.R Dist , T.S. The report of the same has been lodged at the Police Station Chandanagar.
If found, kindly inform Smt. M. MANJULA, WIFE OF Sri. M. RAMESH BABU, Aged about 48 years, Occupation HouseWife, Resident of House No. 2-31/A37. Shivajinagar Colony. Taranagar Village, Serilingampally Mandal, Ranga Reddy District, Hyderabad 500019, T.S. Aadhar No. 855976858611.phone no. :9246579579 Description of lost/misplaced original documents These documents include Original Gift deed (doc no : 9012 of 2018) dated 28-12-2020 registered at Joint Sub-registrar Serilingampally R.R Dist , T.S. The report of the same has been lodged at the Police Station Chandanagar.

Date: /03/2024
Place:Chandanagar

**SD/- Md. Khas